# 'హైదరాబాద్ ఫర్ హైదరాబాదీస్' నినాదం ఇచ్చినవారు?

**టీఎస్‌పీఎస్సీ**
**గ్రూప్-2**
**పేపర్ - 4**
**తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావం**

## తెలంగాణ భావన చారిత్రక నేపథ్యం

### ముల్కీ ఉద్యమం - పరిణామాలు

**1. ముల్కీ సమస్యల వల్ల హత్యకు గురైన ప్రధాని మహ్మద్ గవాన్(బీజాపూర్)కు సంబంధించి కింది వాటిలో ఏది నిజం?**
1) బీదర్‌లో అతి ప్రసిద్ధి చెందిన విద్యా భవనం(మదర్సా) నిర్మించాడు
2) ఖ్వాజా మహ్మద్ గిలానీ రాజు వద్ద ప్రధానిగా పనిచేశాడు
3) మహ్మద్‌షా–3 మరణానంతరం గోల్ గుంబజ్ నిర్మించాడు
ఎ) 1 మాత్రమే బి) 1, 2 మాత్రమే
సి) 1, 3 మాత్రమే డి) 2, 3 మాత్రమే

**2. 'ముల్కీ' నిబంధనలు రద్దు చేసిన అంశంలో కింది వాటిలో వాస్తవమైంది?**
1) 1973లో రద్దు చేశారు
2) ప్రెసిడెన్షియల్ ఆర్డర్ (1975) ద్వారా రద్దు చేశారు
3) 1985లో 610 జీవో ద్వారా రద్దు చేశారు
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 3, 4 మాత్రమే డి) 1, 2 మాత్రమే

**3. 1969 తెలంగాణ ఉద్యమంలో జరిగిన వివిధ సంఘటనలను క్రమ పద్ధతిలో అమర్చండి?**
1) పన్నుల సత్యాగ్రహ ఉద్యమం(వరంగల్)
2) స్త్రీల సత్యాగ్రహం(అబిడ్స్)
3) కాసు బ్రహ్మానంద రెడ్డి నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం
4) కుమార్ లలిత్ కమిటీ
ఎ) 1, 2, 3, 4 బి) 4, 3, 2, 1
సి) 3, 4, 1, 2 డి) 3, 4, 2, 1

**4. 'హైదరాబాద్‌లోని ఉద్యోగాలు హైదరాబాదీలకే' అనే నినాదం ఎప్పుడు వచ్చింది?**
ఎ) 1888 బి) 1919 సి) 1935 డి) 1948

**5. కుమార్ లలిత్ కమిటీకి సంబంధించి అవాస్తవమైంది?**
1) అతను డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
2) తెలంగాణకు చెందిన రూ. 34.10 కోట్ల మిగులు ధనాన్ని ఆంధ్రకు తరలించినట్లుగా పేర్కొన్నారు
3) తెలంగాణకు చెందిన 283 మిలియన్ రూపాయలు తరలించారు.
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 3 మాత్రమే డి) 2, 3 మాత్రమే

**6. 1969 ఉద్యమం నేపథ్యంలో నిరాహార దీక్షలు చేసిందెవరు?**
1) కృష్ణ 2) రవీంద్రనాథ్
3) అనురాధ 4) పట్టాభిరామయ్య
ఎ) 2 మాత్రమే బి) 2,3 మాత్రమే
సి) 1, 2, 3 మాత్రమే డి) పైవారందరూ

**7. కింది వాటిలో అవాస్తమైంది ఏది?**
1) 1901లో ప్రధానిగా కిషన్ పర్షాద్ నియామకం
2) నిజాం రాజ్యంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా ఆంగ్లేయుడైన కాసన్‌వాకర్ నియామకం
3) పద్మజానాయుడు ముల్కీల ఉద్యమంలో పాల్గొనలేదు
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2 మాత్రమే డి) 3 మాత్రమే

**8. 'మా ఉద్యోగాలన్నీ అపహరించి మీ వారికి అప్పగించావు, నీ కుట్రలన్నీ అమలైతే ఇక చిరుద్యోగాలే మాకు గతి' అనే కవిత ముల్కీ ఉద్యమ గీతంగా ప్రసిద్ధి. దీన్ని ఉర్దూ భాషలో ఎవరిని ఉద్దేశించి రాశారు?**
ఎ) మీర్ ఉస్మాన్ ఆలీఖాన్
బి) ఖాదీర్ మొహినుద్దీన్
సి) కాసన్ వాకర్
డి) జయంతీనాథ్ చౌదరి

**9. 1919లో ఉస్మాన్ అలీఖాన్ జారీ చేసిన ఫర్మానా ప్రకారం అవాస్తవమైంది?**
1) నిజాం రాష్ట్రంలో జన్మించిన ప్రతీ వారు ముల్కీలు
2) భర్త ముల్కీ అయితే అతని భార్య కూడా ముల్కీనే
3) భార్య ముల్కీ అయితే ఆమె భర్త కూడా ముల్కీనే
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2 మాత్రమే డి) 3 మాత్రమే

**10. నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1933లో ముల్కీల ఉద్యోగాల రక్షణ కోసం ఫర్మానా జారీ చేశారు. దీన్ని బట్టి వాస్తవమైంది?**
1) విద్యావంతులైన ముల్కీలతోనే ఉద్యోగాలు భర్తీ చేయటం
2) కమిషనర్ (కొత్వాల్) రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి మద్దతు
3) నిజాంకు కృతజ్ఞతగా హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు
4) మీర్ అక్బర్ అలీఖాన్, అబుల్ హసన్ సయ్యద్ మొదలైన నాయకులు నిజాంను వ్యతిరేకించారు
ఎ) 1 మాత్రమే బి) 1, 3 మాత్రమే
సి) 2, 4 మాత్రమే డి) 1, 2, 3 మాత్రమే

**11. 'ది నిజాం సబ్జెక్ట్ లీగ్' లేదా 'ముల్కీలీగ్' లేదా జమీయత్ రిఫాయామే నిజాం ఏర్పడిన సంవత్సరం?**
ఎ) 1919 బి) 1933 సి) 1935 డి) 1940

**12. 'హైదరాబాద్ ఫర్ హైదరాబాదీస్' అని నినాదం ఇచ్చినవారు?**
ఎ) నవాబ్ నిజామత్ జంగ్
బి) సాదర్ బహదూర్ యార్ జంగ్
సి) సాదర్ యార్ జంగ్
డి) పై వారందరూ

**13. 'నిజాం ప్రజల సంఘం (1935)' ఒత్తిడి మేరకు నిజాం రాజు వేసిన కమిటీ?**
ఎ) అయ్యంగార్ కమిటీ బి) కిషన్ పర్షాద్
సి) పద్మజానాయుడు డి) బి, సి

**14. 1888లో నిజాం మహబూబ్ అలీఖాన్ రూపొందించిన నిబంధనల్లో లేనిది?**
1) ముల్కీ అనే పదం ఉపయోగించలేదు
2) కనీసం 12 ఏళ్లు రాజ్యంలో నివసించిన వారు స్థానికులు
3) నాన్ ముల్కీలు నిజాం రాజ్యంలో ఉద్యోగాలు పొందాలంటే ప్రధానమంత్రిచే ప్రత్యేక అనుమతి తీసుకోవాలి
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 2, 3 మాత్రమే డి) పైవన్నీ

**15. ఏ నిజాం రాజు 'ఉద్యోగుల సాధారణ జాబితా' విడుదల చేశారు?**
ఎ) నిజాం అలీఖాన్
బి) అఫ్జల్ ఉద్దౌలా
సి) మహబూబ్ అలీఖాన్
డి) మీర్ ఉస్మాన్ అలీఖాన్

**16. ఉద్యోగుల సాధారణ జాబితాలో లేని అంశం?**
1) నిజాం రాజ్యంలో గెజిట్ ఉద్యోగులు 680 మంది
2) 76 శాతం నాన్ ముల్కీలు ఉద్యోగులుగా ఉన్నారు
3) ముల్కీలు కేవలం 233 మంది మాత్రమే ఉన్నారు
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 3 మాత్రమే డి) 2, 3 మాత్రమే

**17. 'యంగ్ మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ సొసైటీ' స్థాపించిన సంవత్సరం?**
ఎ) 1879 బి) 1897 సి) 1888 డి) 1898

**18. కిందివాటిని జతపర్చండి.**
1) సికింద్రాబాద్
2) హైదారాబాద్
3) చాదర్‌ఘాట్
4) రెసిడెన్సీ బజార్
i) సోషల్ క్లబ్ (హిందూ)
ii) ఆల్బర్ట్ రీడింగ్ రూం
iii) మాల్యాల సభ
iv) హైదరాబాద్ యువకుల సంఘం
ఎ) 1–i, 2–ii, 3–iii, 4–iv
బి) 1–ii, 2–iii, 3–i, 4–iv
సి) 1–ii, 2–i, 3–iii, 4–iv
డి) 1–ii, 2–iv, 3–iii, 4–i

**19. మౌల్వీ మహ్మద్ ముర్తజా ఏ సంఘం ఉపాధ్యక్షులు?**
ఎ) మాల్యాల సభ
బి) థియోసోఫికల్ సమాజం
సి) హైదరాబాద్ యువకుల సంఘం
డి) హిందూ సోషల్ క్లబ్

**20. 'జీవరక్ష జ్ఞాన ప్రచారక మండలి' స్థాపకులెవరు?**
ఎ) సేఠ్ లాల్‌జీ మేఘ్‌జీ
బి) కిషన్ జీ
సి) నారాయణ్ గుణాజీ వేలింకర్
డి) రామస్వామి అయ్యర్

**21. 'హైదరాబాద్ రాష్ట్ర సంస్కరణల సంఘం' స్థాపనలో లేనివారు?**
ఎ) వామన్ నాయక్ బి) అసర్గ్ హుస్సేన్
సి) రాఘవేంద్ర శర్మ
డి) రాయ్‌బాల్ ముకుంద్

**22. హైదరాబాద్ రాజ్యంలో స్వదేశీ లీగ్ ఉద్యమ నాయకులు కానివారు?**
ఎ) శ్రీవజ బి) కాశీనాథ్ వైద్య
సి) పద్మజానాయుడు డి) శ్రీహమాన్

**23. 'నీలగిరి' (1922) పత్రికకు సంబంధించి అవాస్తమైంది?**
ఎ) ఇది తొలి రాజకీయ పత్రిక
బి) రామ నర్సింహారావు సంపాదకత్వంలో వెలువడింది
సి) రాజకీయాల గురించి వ్యంగ్యంగా వివరించేది
డి) ఈ పత్రిక నల్గొండ జిల్లా కేంద్రం నుంచి ప్రారంభమైంది

**24. తెలంగాణలో ప్రప్రథమంగా ఆంగ్ల, తెలుగు పత్రికలు ప్రచురణలు చేసింది?**
ఎ) సురవరం ప్రతాపరెడ్డి
బి) రామానుజాచార్యులు
సి) బి.ఎస్.శర్మ డి) రాజగోపాల్

**25. కిందివాటిలో సాయంకాల పత్రిక ఏది?**
ఎ) గారిసన్ బి) దక్కన్ కేసరి
సి) శోభ డి) హైదరాబాద్ బులెటిన్

**26. తెలుగు 'మీజాన్' పత్రిక సంపాదకులు?**
ఎ) సురవరం ప్రతాపరెడ్డి
బి) అడవి బాపిరాజు
సి) మందుముల నర్సింహారావు
డి) రామానుజాచార్యులు

**27. సరికానిది జత?**
ఎ) రయ్యత్ పత్రిక – నర్సింగ్‌రావు
బి) ఇమ్రోజ్ – షోయబ్ ఉల్లాఖాన్
సి) గారిసన్ – వీరభద్రశర్మ
డి) పయాం – అబ్దుల్ గఫార్

**28. 'తెలుగు తల్లి' పత్రిక ప్రచురించినవారు?**
ఎ) రాచముళ్ల సత్యవతి
బి) అప్పయ్యశాస్త్రి సి) పి.యస్. శర్మ
డి) బి.ఎస్. శర్మ

**29. దేవులపల్లి రామానుజారావు సంపాదకత్వంలో వెలువబడిన 'శోభ' పత్రిక ముఖ్య కేంద్రం?**
ఎ) నిజామాబాద్ బి) వరంగల్
సి) హైదరాబాద్ డి) నల్లగొండ

**30. 'చార్మినార్ గాసిప్' శీర్షికతో ఏ పత్రికలో వ్యాసాలు వచ్చేవి?**
ఎ) హైదరాబాద్ బులెటిన్
బి) దక్కన్ కేసరి సి) శోభ డి) గారిసన్

**31. 1969 ఫిబ్రవరి 4న జీవో 36కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో రిట్ దాఖలు చేసినవారు?**
ఎ) ఎ.వి. నర్సింహారావు
బి) పి.వి. నర్సింహారావు
సి) కొండా మాధవరెడ్డి
డి) కాసాని వెంకటరత్నం

**32. 'పంచసూత్ర' ప్రణాళిక (1972 నవంబర్ 27) లోని ముఖ్యాంశం?**
1) హైదరాబాద్ – సికింద్రాబాద్‌లో సమ్మిళిత పోలీస్ దళం
2) మిగులు ధనం లెక్కలు తీయడానికి ఉన్నతాధికార సంఘం
3) తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగాలు స్థానికులకే
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2 మాత్రమే డి) 2, 3 మాత్రమే

**33. తెలంగాణలో ఎంతమంది స్థానికేతరులు ఉద్యోగాలు పొందారో తొలిసారి గణాంకాలతో తేల్చిన కమిటీ?**
ఎ) కుమార్ లలిత్ 2) జస్టిస్ భార్గవ
3) జయ భరత్ రెడ్డి 4) సుందరేశన్

**34. హైదరాబాద్(నిజాం) రాజ్య విస్తీర్ణం ఎంత?**
ఎ) 82,698 చ.మైళ్లు
బి) 68,982 చ.మైళ్లు
సి) 74,698 చ.మైళ్లు
డి) 89,682 చ.మైళ్లు

**35. 'నిజాం సబ్జెక్ట్స్ లీగ్' అనే సంస్థను నెలకొల్పినవారు?**
ఎ) బూర్గుల రామకృష్ణారావు
బి) కె.ఎం. వెల్లోడి
సి) గోవింద్ వల్లభ్‌పంత్
డి) నవాబ్ సాదర్‌యార్ జంగ్

**36. 'సాలార్‌జంగ్–1 నిజాం రాజ్య వ్యవస్థను పునరుజ్జీవింప చేశాడు' అని వ్యాఖ్యానించిన వారు?**
ఎ) లార్డ్ కానింగ్ బి) రాణి విక్టోరియా
సి) విలియం డిగ్బీ డి) కాసన్ వాకర్

**37. ఆది హిందువుల చేతి వృత్తుల నైపుణ్యం ప్రదర్శించడానికి 'హైదరాబాద్‌లో చేతి వృత్తుల ప్రదర్శన'ను ఎప్పుడు నిర్వహించారు?**
ఎ) 1920 బి) 1925
సి) 1928 డి) 1934

### సమాధానాల

| | | | | |
|---|---|---|---|---|
| 1) ఎ | 2) ఎ | 3) డి | 4) ఎ | 5) సి |
| 6) డి | 7) డి | 8) సి | 9) డి | 10) డి |
| 11) సి | 12) ఎ | 13) ఎ | 14) ఎ | 15) సి |
| 16) బి | 17) ఎ | 18) బి | 19) సి | 20) ఎ |
| 21) డి | 22) బి | 23) సి | 24) బి | 25) ఎ |
| 26) బి | 27) సి | 28) ఎ | 29) బి | 30) సి |
| 31) ఎ | 32) ఎ | 33) సి | 34) ఎ | 35) ఎ |
| 36) సి | 37) బి | | | |